# ముఖ్యమంత్రి సహాయ నిధితో జగదేవి పేటకు చెందిన పేద మహిళకు ప్రాణభిక్ష



నెల్లూరు పెన్ పవర్ మార్చి 12. తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితురాలికి 3.05 లక్షల ఎల్ఓసీ మంజూరు.సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల పాలిట వరం.ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్) పేదల పాలిట వర ప్రసాదమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామానికి చెందిన వంగపూడి సుమతి ప్రాణాపాయ స్థితిలో ఉండగా ఆమె వైద్యం కోసం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిచొరవతో ప్రభుత్వం రూ. 3.05 లక్షల ఎల్ఓసీని మంజూరు చేసింది. జగదేవిపేట గ్రామానికి చెందిన వంగపూడి రంగయ్య భార్య సుమతి తీవ్ర అనారోగ్యానికి గురై తిరుపతిలోని సిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమించడంతో వైద్యులు అత్యవసరంగా ప్లాస్మా ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని సూచించారు. అత్యంత పేద కుటుంబం కావడంతో అంత ఖర్చు భరించలేక, బాధితురాలు భర్త రంగయ్య ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు.బాధితురాలి పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెంటనే స్పందించారు. నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో మాట్లాడి పరిస్థితి తీవ్రతను వివరించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 3లక్షల 05 వేల విలువైన ఎల్ఓసీ లెటర్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసింది. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సుమతి భర్త రంగయ్యకు ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు. తన భార్య ప్రాణాలు కాపాడేందుకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బాధితురాలి భర్త రంగయ్య కృతజ్ఞతలు తెలియ చేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీవితాంతం రుణపడి ఉంటామని కన్నీటి పర్యంతమయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో నిరుపేదలకు ప్రాణభిక్ష పెడుతున్నారని ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలియజేశారు.

# ప్రజల కోసం నిరంతరం పాటుపడే నేత జగనన్న పూజిత






నెల్లూరు పెన్ పవర్ మార్చి 12. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజా నేత జగనన్నకు హృదయపూర్వక శుభాకాంక్షలు పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే నేత జగన్మోహన్ రెడ్డి పూజిత మహిళలకు, విద్యార్థులకు, పెద్దపీట వేసిన నాయకుడు జగనన్న-పూజిత పేద ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని ఆరాధించే నేత జగనన్న పూజిత కాకాణి పూజిత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను, బ్రతికించేందుకు జగన్మోహన్ రెడ్డి గారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 15 సంవత్సరాలు పూర్తిచేసుకుని 16 సంవత్సరంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ,ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకోసం పనిచేస్తుంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు గర్వపడుతున్నాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కష్ట ,నష్టాలకు ఓర్చుకుని జగనన్న గెలిపించుకునేందుకు కష్టపడుతున్నారు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగనన్న ముఖ్యమంత్రిగా ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమాలు అందజేశారు జగనన్న ముఖ్యమంత్రిగా మహిళలకు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి, మహిళలకు అన్ని విధాల అండగా నిలిచాడు జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు స్వర్ణ యుగాన్ని చూశారు జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి ప్రజల కోసం ప్రతినిత్యం పాటుపడుతున్నారు జగనన్న నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నా రాజు, రాజ్యాన్ని పాలించాలంటే చాలా గొప్ప లక్షణాలు ఉండాలి,ముఖ్యంగా ప్రజల మీద కరుణ, దయ, జాలి ఉండాలి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గొప్ప రాజు లాగ ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా పాలించిన రాజు జగనన్న కూటమి ప్రభుత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పథకాలు రానివ్వకుండా పక్షపాత ధోరణితో పాలిస్తున్నారు,జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశారు నాకు ఓటు వేయని ప్రతిపక్ష పార్టీల వారికి ఎందుకు సంక్షేమ పథకాలు ఇవ్వాలని ఏనాడు జగనన్న ఆలోచన చేయలేదు ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తూ, పాటుపడే మంచి నాయకుడు జగనన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు జగనన్న, రాజశేఖర్ రెడ్డి అభిమానులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

# రాజీతో త్వరితగతిన కేసుల పరిష్కారం : జడ్జి శ్రీనివాస్ నాయక్ పిలుపు



శ్రీకాళహస్తి , పెన్ పవర్, మార్చ్, 12 : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీ శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో జరుగుతుందని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ... రాబోయే మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు అంతిమ తీర్పుగా పరిగణించబడుతుందని, దానికి ఎటువంటి అప్పీలు ఉండదని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చని, రాజీకి లోబడే క్రిమినల్ కేసులను కూడా చర్చల ద్వారా ముగించుకోవచ్చని చెప్పారు. అలాగే కోర్టులో పెండింగ్‌లో లేని ప్రీ లిటిగేషన్ కేసులను కూడా లోక్ అదాలత్‌లో రాజీ చేయవచ్చని వివరించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు సహకరించి లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మాతమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ఆహ్వానం



తొట్టంబేడు, పెన్ పవర్, మార్చి ,12 : తొట్టంబేడు మండలం రామచంద్రపురం గ్రామదేవత అయిన మాతమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మరియు ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిని గ్రామస్తులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. కుట్టుముల్ల చంద్ర నేతృత్వంలో గ్రామ పెద్దలు, యువకులు కలిసి ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేసి, కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో నిర్వహించనున్న మాతమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ మహోత్సవానికి పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొననున్నట్లు తెలిపారు. గ్రామస్తులు అందజేసిన ఆహ్వానాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సంతోషంగా స్వీకరించి, కార్యక్రమానికి హాజరై తన సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరోజనమ్మ, మందా మస్తాన్, మందా వెంకటసుబ్బయ్య, మందా శ్యామలమ్మ, మల్లారపు మురళి, రమణయ్య, గిరి తదితర గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

కొనకనమిట్ల (మార్కాపురం జిల్లా) : పెన్ పవర్, మార్చి, 12: మార్కాపురం జిల్లా కొనకమిట్ల మండలంలోని గార్లదిన్నె పంచాయతీలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెలుగొండ స్వామి తిరునాళ్ల సందర్భంగా ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు రెండో రోజు ఉత్సాహభరితంగా సాగాయి. న్యూ కేటగిరీకి సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తొమ్మిది ఎడ్ల జతలు గురువారం జరిగిన పోటీల్లో తలపడ్డాయి. ఈ పోటీలను మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ప్రారంభించారు. ఈ పోటీల చివరి రోజు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## రాయలసీమ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# విద్యార్థులకి ఉచితంగా సైకిల్ పంపిణీ కార్యక్రమం లో చేజర్ల






నెల్లూరు పెన్ పవర్ మార్చి 12. ఎస్ ఈ ఐ ఎల్ కంపెనీ సహకారంతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకి ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండల కేంద్రంలో ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,శాసనమండలి సభ్యులు, టీడీపీనెల్లూరు

పార్లమెంట్ అధ్యక్షుడు బీద రవిచంద్ర, శాసనమండలి సభ్యులు బి రాంగోపాల్ రెడ్డి,డాక్టర్ జెడ్ శివప్రసాద్ మరియు ఇతర అధికారులు,కూటమి నాయకులు తో కలిసి పాల్గొనడం జరిగింది.

# సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిది : రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి





నెల్లూరు పెన్ పవర్ మార్చి 12. 34 మందికి 25 లక్షల రూపాయలు చెక్కులను అందించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 34 మందికి 25 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న పేదల ప్రాణాలకు భరోసా కల్పిస్తోందన్నారు..దరఖాస్తు చేసుకొన్న వారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేస్తున్నారు.రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాటమీద నిలబడే ప్రభుత్వం మాదని.. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాము.రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 475 మందికి 5 కోట్ల రూపాయల చెక్కులు అందజేశాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు, కో క్లస్టర్ ఇంచార్జ్ లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో నత్తం హరిబాబు జన్మదిన సేవ







శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి ,12 : ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం (ఏపీజేఎఫ్) తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తం హరిబాబు పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలంలోని బసవయ్యపాలెం గ్రామంలో ఉన్న భవిత కేంద్రంలో ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నత్తం హరిబాబు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, ఆ ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. వారి అభివృద్ధికి సమాజం మొత్తం తోడ్పడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్యా, శిక్షణా అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో మార్పు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కలగుంట భరత్ రెడ్డి, దామా ధనశేఖర్, కాకి హరిబాబు, కోట చంద్రశేఖర్, గంధం చంద్రశేఖర్, షేక్ బాబ్జాన్, షేక్ జుమ్‌లేషా, మునిశేఖర్, వెంకటేష్, గంధం మునిచంద్ర, రమేష్, రాజా తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు ఎం. చైతన్య, ఎస్. నాగరాజు, ఎం. మోహన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పి. సుమలత, అంగన్వాడీ కార్యకర్త రేవతి కూడా పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి, మార్చి 12: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం (ఏపీజేఎఫ్) తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తం హరిబాబు పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలంలోని బసవయ్యపాలెం గ్రామంలో ఉన్న భవిత కేంద్రంలో ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నత్తం హరిబాబు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, ఆ ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. వారి అభివృద్ధికి సమాజం మొత్తం తోడ్పడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్యా, శిక్షణా అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో మార్పు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కలగుంట భరత్ రెడ్డి, దామా ధనశేఖర్, కాకి హరిబాబు, కోట చంద్రశేఖర్, గంధం చంద్రశేఖర్, షేక్ బాబ్జాన్, షేక్ జుమ్‌లేషా, మునిశేఖర్, వెంకటేష్, గంధం మునిచంద్ర, రమేష్, రాజా తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు ఎం. చైతన్య, ఎస్. నాగరాజు, ఎం. మోహన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పి. సుమలత, అంగన్వాడీ కార్యకర్త రేవతి కూడా పాల్గొన్నారు.

# కోట్లాది ప్రజల గొంతుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

## ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## కావలి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి





కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 12 మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన లక్ష్యంగా ఏర్పాటై, విలువలు విశ్వసనీయతతో ప్రజలకు దగ్గరై, రాష్ట్రంలోని కోట్లాది ప్రజల గొంతుకగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలిచిందని ఆ పార్టీ కావలి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం వైఎస్సార్సీపీ కావలి నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆయన నివాసంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి 15 వసంతాలు పూర్తిచేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నాయకులు కార్యకర్తలతో కలిసి జెండా ఎగురవేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షమైనా, అధికారపక్షమైనా ప్రజల అభిమతమే ధ్యేయంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ప్రజల కష్టాల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టిందన్నారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95 శాతం అమలు చేశారన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు వెన్నుదన్నుగా నిలవడమే కాకుండా, గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల గుమ్మం వద్దకే ప్రభుత్వాన్ని తీసుకెళ్లిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందన్నారు. నాయకులు, కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 15 ఏళ్ల ప్రస్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నోఒడిదుడుకులు చూసిందని, రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వాయిల తిరుపతి, సాహుల్ అమీద్, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కనుమర్లపూడి వెంకటనారాయణ, రాజశేఖర్, చెన్ను ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి జంపాని రాఘవులు, దామిశెట్టి సుధీర్ నాయుడు, పర్రి మహేశ్వరి , వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిజిక్స్ టీచర్‌పై దాడి ఘటనపై ఆగ్రహం -- పాఠశాల ఎదుట తల్లిదండ్రుల నిరసన

వెంకటకృష్ణకు మద్దతుగా నినాదాలు -- దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



తొట్టంబేడు, పెన్ పవర్, మార్చి ,12 : తొట్టంబేడు మండలం పెద్దకన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిపై జరిగిన దాడి ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం పాఠశాల ఎదుట నిరసన చేపట్టారు. పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెంకటకృష్ణ మంగళవారం సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సమయంలో తెలుగు ఉపాధ్యాయురాలు మహాలక్ష్మి కుమారుడు చైతన్య తనపై దాడి చేశాడని ఆరోపిస్తూ శ్రీకాళహస్తి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన తల్లిని అవమానిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ తనపై దాడికి పాల్పడ్డాడని ఆయన పోలీసులకు తెలిపారు. ఇదే ఘటనపై తెలుగు ఉపాధ్యాయురాలు మహాలక్ష్మి కూడా పోలీసులను ఆశ్రయించారు. వెంకటకృష్ణ తనను కులం పేరుతో దూషించడమే కాకుండా వేధింపులకు గురిచేస్తున్నాడని ఆమె ఫిర్యాదు చేశారు. తన కుమారుడు ఎలాంటి దాడి చేయలేదని ఆమె స్పష్టం చేశారు. దీంతో ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో పాఠశాలలో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం పాఠశాల ఎదుటకు చేరుకుని ఫిజిక్స్ ఉపాధ్యాయుడు వెంకటకృష్ణకు మద్దతుగా నిరసన చేపట్టారు. సౌమ్యుడు, వినయశీలి అయిన ఉపాధ్యాయుడిపై దాడి జరగడం అమానుషమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. "తెలుగు టీచర్ వద్దు -- ఫిజిక్స్ టీచర్ ముద్దు" అంటూ నినాదాలు చేశారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు వెంకటకృష్ణకు తగిన న్యాయం జరగకపోతే ఉన్నతాధికారుల కార్యాలయాల ఎదుట కూడా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

# దివ్యాంగులకు ఉచిత సహాయక పరికరాల పంపిణీ శిబిరం -- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి


శ్రీకాళహస్తి , పెన్ పవర్, మార్చి ,12 : దివ్యాంగులు మరియు వయోవృద్ధులకు చేయూతనందించేందుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సహాయక పరికరాల పంపిణీ శిబిరం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ వీల్‌చైర్లు, బ్యాటరీ ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, చేతికర్రలు, కృత్రిమ అవయవాలు తదితర పరికరాలను అర్హులైన వారికి ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరం మార్చి 13వ తేదీ (శుక్రవారం) ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని వెల్లడించారు. దివ్యాంగులు సులభంగా పాల్గొనేలా రెండు కేంద్రాల్లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్‌పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఒక కేంద్రం, అలాగే ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరో కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన దివ్యాంగులు మరియు వయోవృద్ధులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని శిబిరానికి హాజరై ఉచిత సహాయక పరికరాలను పొందాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగుల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటువారిరోజువారీ కార్యకలాపాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఆయన తెలిపారు.



# మహిళా స్నేహపూర్వక పంచాయతీగా బొక్కిసంపాలెం -- కేంద్ర ప్రత్యేక బృందం సందర్శన








శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి 12 : శ్రీకాళహస్తి మండలంలోని బొక్కిసంపాలెం గ్రామపంచాయతీ మహిళా స్నేహపూర్వక పంచాయతీగా ఎంపిక కావడంతో గురువారం కేంద్ర ప్రత్యేక బృందం గ్రామాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా కేంద్ర బృందంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పంచాయతీ పరిధిలో మహిళలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో పోషకాహారానికి సంబంధించిన న్యూట్రిషన్ ఫుడ్ స్టాల్స్, ఆర్గానిక్ పద్ధతిలో పండించిన కూరగాయల స్టాల్స్ ఏర్పాటు చేసి కేంద్ర అధికారులకు చూపించారు. మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలు, గ్రామ అభివృద్ధిలో వారి పాత్రను అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా కేంద్రం నుండి వచ్చిన అధికారులను సర్పంచ్ రేఖ దుశ్యాలువాలతో సన్మానించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ మహిళల చొరవతో పంచాయతీ అభివృద్ధి మంచి దిశగా సాగుతోందని ప్రశంసించారు. త్వరలోనే గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు విడుదల చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కె. సుబ్రహ్మణ్యం, మునిరెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతనంగా డిఫెన్స్ పరిశ్రమ శంకుస్థాపనకు రాష్ట్ర ఐటి ఎలక్ట్రానిక్స్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



నెల్లూరు పెన్ పవర్ మార్చి 12. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న సాగర్ డిఫెన్స్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి యువనేత నారా లోకేష్ జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు,నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం నారా లోకేష్ చేతుల మీదుగా జరిగిన ఈ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి వేగంగా ముందుకు సాగుతోంది. ఈ నూతన పరిశ్రమల ఏర్పాటు ద్వారా మన ప్రాంత యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయి.

# వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం







శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి 12 :శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు పండ్లు, బన్‌లు, బిస్కెట్లు పంపిణీ చేసి వారికి ఆనందాన్ని పంచారు. ఈ కార్యక్రమాన్ని జీ. విజయ్ కుమార్ రెడ్డి (బి.ఎమ్.ఆర్. సైనికుడు), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు. వృద్ధులతో ముచ్చటించి వారి ఆరోగ్య పరిస్థితులు, సంక్షేమం గురించి తెలుసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తూ తమను గుర్తు చేసుకుని సహాయం చేసిన బియ్యపు కుటుంబ సభ్యులు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో సేవా భావంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ భారతీయ జనతా పార్టీ సమావేశం జరిగింది.



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 12. ఈరోజు ఉదయం 11 గంటలకు బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో (డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ భవన్) భారతీయ జనతా పార్టీ బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ కుమార్ అధ్యక్షతన అర్బన్ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అర్బన్ ఇంచార్జ్ గౌరవనీయులు మారుబోయిన శ్రీనివాసులు గౌడ్ పాల్గొన్నారు. ఈనెల 15వ తేదీ సాయంకాలం ప్రారంభమై 16వ తేదీ ముగించు ప్రశిక్షణా తరగతులు ఆవశ్యకత మరియు ఏర్పాట్లు గురించి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ఆలూరు నాగవేణి, అర్బన్ పూర్వ అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్ బాబు,కోపరేటివ్ బ్యాంక్ సభ్యులు మాచవరం శ్రీనివాసులు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి జడపల్లి రవణమ్మ, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గోళ్ల నర్సింహులు, ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి మహిమలురు ప్రవీణ్ కుమార్, అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, బీజేవైఎం అర్బన్ అధ్యక్షులు తానా మణికంఠ, అర్బన్ ఉపాధ్యక్షులు యరాశి రామారావు, బొర్రురామచంద్రయ్య, సందల నాగేశ్వరరావు, కోనం శ్రీనివాసులు, అర్బన్ కార్యదర్శులు శ్రీమతి బొందిలి శాలిని రాణి,కాసా వెంకట్ నగర్జున్, అర్బన్ బీజేవైఎం నాయకులు ఉకోటి శశి, కుప్పురాల ముని, రాపూరు శ్రీనివాసులు, మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# జర్నలిస్టుపై దాడిని తీవ్రంగా ఖండించిన హిందూ జర్నలిస్టు ఫోరం.





తిరుపతి/పెన్ పవర్ /మార్చి 12 చంద్రగిరి నియోజకవర్గంలో భూ కబ్జాలపై వార్త కథనం రాసిన సీనియర్ జర్నలిస్టు ఉమాపతిపై జరిగిన దాడిని హిందూ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి పొన్నా రవికుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని ఆయన అన్నారు. పేరూరు పంచాయతీ పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉమాపతి ఒక కథనం ప్రచురించగా, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు పంచాయతీ కార్యాలయానికి వెళ్లిన సమయంలో కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో ఉమాపతికి చెవిలో రక్తస్రావం కావడంతో పాటు శరీరంపై గాయాలు కావడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కులం పేరుతో దూషణలు చేసినట్లు వస్తున్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు ఉమాపతికి త్వరగా ఆరోగ్యం చేకూరాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, పోలీసులకు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులతో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి పొన్నా రవికుమార్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల స్వేచ్ఛను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 12 జలదంకి మండలంలో గురువారం 16వ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన జలదంకి తో పాటు బ్రాహ్మణక్రాక, 9వ మైలు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించి, కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్థానికంగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జలదంకిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇస్కా మదన్మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు దేవరపల్లి రఘురామి రెడ్డి, సురే వెంకట శేషారెడ్డి ల ఆధ్వర్యంలో, తొమ్మిదవ మైలులో జడ్పిటిసి మేదరమెట్ల శివ లీల, వైఎస్ఆర్సిపి నాయకుడు చేజర్ల హరిబాబు రెడ్డి ల ఆధ్వర్యంలో, బ్రాహ్మణక్రాకలో వేలమూరి శ్రీధర్ రెడ్డి, వేలమూరి చైతన్య రెడ్డి, దేవరపల్లి శివారెడ్డి ల ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకే ప్రజాక్షేత్రంలో పురుడు పోసుకున్న పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టాల్లో తోడుగా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అధికార కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ





కోవూరు పెన్ పవర్ మార్చి 12. ఈరోజు కోవూరులో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భవ దినోత్సవం చాలా ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు అత్తిపల్లి అనూప రెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, శివుని నరసింహారెడ్డి, నీళ్లపరెడ్డి హరి ప్రసాద్ రెడ్డి, రామ్ రెడ్డి మల్లికార్జున రెడ్డి, కవరగిరి శ్రీలత, యాడాం లక్ష్మి, ఈ కార్యక్రమంలో వైయస్సార్ నాయకులు వైఎస్ఆర్ కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఎన్ని సమస్యలు వచ్చినా ఎన్ని అడ్డంకాలు వచ్చిన మా వైయస్సార్ పార్టీ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సహాయం చేస్తుంది అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు కేక్ కటింగ్ చేశారు దివంగినేత డా.వైయస్ రాజశేఖరరెడ్డి బొమ్మ కు పూలమాల వేసి నివాళి అర్పించారు

## వెంకయ్య ఉత్తర క్రియలో పాల్గొన్నవైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి...



పెళ్లకూరు, పెన్ పవర్, మార్చి 12 పెళ్ళకురు మండలం, రావులపాడు గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నలజాం . వెంకయ్య ఫిబ్రవరి నెల 28న మృతి చెందాడు. ఉత్తర క్రియలు గురువారం రావులపాడు గ్రామంలో జరిగాయి. ఉత్తర క్రియలు కార్యక్రమానికి వైసిపి ప్రధాన నాయకులు, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కామిరెడ్డి. సత్య నారాయణ రెడ్డి, గెంజి. మాతయ్య, గెంజి మస్తానయ్య, పెళ్లకూరు మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిలిమేటి మురళి, వైఎస్ఆర్సిపి పెళ్లకూరు మండలం గెంజి. దయా కృష్ణ, అక్కుపల్లి. వెంకటరమణయ్య పెళ్లకూరు.వెంకట రమణయ్య, పెళ్లకూరు. గోపి కృష్ణ,పేరం బాకు. సుబ్రహ్మణ్యం, హాజరయ్యారు. స్వర్గీయ వెంకయ్య చిత్రపటానికి పుష్పాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబీకులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు.

## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి బి.పావని కు ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పులగర శోభనబాబు వినతి



నెల్లూరు పెన్ పవర్, మార్చి 12 ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి బి.పావని కు ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పులగర శోభనబాబు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా శోభనబాబు మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అర్హులైన అందరికీ పట్టణ పరిధిలో ఇంటి స్థలం 15 అంకణాలు,గ్రామీణ ప్రాంతాలలో 18 అంకణాలు ఇళ్ల స్థలాలకు ఇవ్వాలని కోరారు. ఇళ్ల నిర్మాణాలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసం 10 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు వ్యవసాయ పొలాల పట్టాదారుల సమస్యలకు సప్పర పరిష్కారం చెప్పాలన్నారు.

# గూడూరు ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి నా ప్రసన్న కుమార్ రెడ్డి





ఇందుకూరుపేట పెన్ పవర్ మార్చి 12. కోవూరు నియోజకవర్గం,ఇందుకూరుపేట మండలం, కోమరిక గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు, వై.యస్.ఆర్ కుటుంబానికి వీరాభిమాని గూడూరు ప్రభాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నేడు కోమరిక గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి వారి ఉత్తరక్రియలు పాల్గొని స్వర్గీయ ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శింన. వైసీపీ రాష్ట్ర పి ఏ సీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో. మాజీ శాసనసభ్యులు సి.వి శేషారెడ్డి వైసీపీ నాయకులు వీరి చలపతిరావు మవులూరు శ్రీనివాసులురెడ్డి

గొల్లపల్లి విజయకుమార్, కొండూరు వెంకట సుబ్బారెడ్డి కొండూరు అనిల్ బాబు కలువ బాల శంకర్ రెడ్డి, బట్టేపాటి నరేంద్ర రెడ్డి వెంకట కృష్ణారెడ్డి (జేజే పేట), కొండూరు కృష్ణారెడ్డి ,చింతపంంటి వెంకటేశ్వర్లు వేణంబాక మహేందర్ రెడ్డి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరించిన టిటిడి ఈవో.



తిరుపతి/పెన్ పవర్/ మార్చి 12 తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఈవో శ్రీ ఎం.రవిచంద్ర గురువారం ఆవిష్కరించారు. టిటిడి నివాస గృహంలోని ఈవో చాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మార్చి 17 నుండి 25వ తేదీ వరకు శ్రీ కోదండ రామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 16న అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. అలాగే, మార్చి 19న ఉగాది ఆస్థానం, మార్చి 27 నుండి 29వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, మార్చి 30 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు తెప్పోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఈవో కోరారు. అంతకుముందు ఆలయ అర్చకులు టిటిడి ఈవో కు వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఆలయ సిబ్బంది , అర్చకులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 12 జలదంకి మండలంలో గురువారం 16వ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన జలదంకి తో పాటు బ్రాహ్మణక్రాక, 9వ మైలు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించి, కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్థానికంగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జలదంకిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇస్కా మదన్మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు దేవరపల్లి రఘురామి రెడ్డి, సురే వెంకట శేషారెడ్డి ల ఆధ్వర్యంలో, తొమ్మిదవ మైలులో జడ్పిటిసి మేదరమెట్ల శివ లీల, వైఎస్ఆర్సిపి నాయకుడు చేజర్ల హరిబాబు రెడ్డి ల ఆధ్వర్యంలో, బ్రాహ్మణక్రాకలో వేలమూరి శ్రీధర్ రెడ్డి, వేలమూరి చైతన్య రెడ్డి, దేవరపల్లి శివారెడ్డి ల ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకే ప్రజాక్షేత్రంలో పురుడు పోసుకున్న పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టాల్లో తోడుగా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అధికార కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్యాస్ సిలిండర్లపై అపోహలు వద్దు : ఆర్డిఓ భవాని



పలమనేరు,పెన్ పవర్, మార్చి 12 గ్యాస్ సిలిండర్లపై ప్రజలెవ్వరూ అపోహలు పడవద్దని ఆర్డిఓ భవాని అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం పలు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో ఆర్డిఓ భవాని, తహసీల్దార్ ఇన్బనాదన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ..గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడిందని,ధరలు భారీగా పెరిగాయన్న నిరాధార వార్తలను సామాజిక మాధ్యమాలలో ఎవరైనా ప్రచారం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యుద్ధం నేపథ్యంలో సరఫరా నిలిచిపోతుందని అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో భయాందోళనలు కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని అన్నారు. గ్యాస్ ఏజెన్సీల ద్వారా గ్యాస్ వినియోగదారులకు డొమెస్టిక్ సిలిండర్లు సాధారణంగానే సరఫరా కొనసాగుతుందని, ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

వినియోగదారులు ఫోన్ ద్వారా సిలిండర్ కోసం ఎలా బుక్ చేసుకుంటారో అలాగే గ్యాస్ ఏజెన్సీ తమ కుటుంబం వద్దకే సిలిండర్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. సిలిండర్ కోసం ఎవరు భయాందోళన చెందవలసిన అవసరం లేదని ఆమె అన్నారు.

## ప్రజ్ఞా వికాసం పరీక్ష విజేతలకు బహుమతుల అందజేత

కాకినాడ : పెన్ పవర్, మార్చి, 12: ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో నిర్వహించిన ప్రజ్ఞా వికాస పరీక్షల విజేతలకు గురువారం బహుమతులను ప్రదానం చేశారు. స్థానిక అనందభారతి హైస్కూల్ నందు నగర కార్యదర్శి పి.సత్యం అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా కాకినాడ మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రవి, ఆనందభారతి ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు హాజరై మాట్లాడారు. ప్రజ్ఞ వికాస పరీక్షలు విద్యార్థులలో పరీక్ష భయాన్ని పోగొట్టడానికి చాలా బాగా ఉపయోగపడిందన్నారు. విద్యార్థులందరూ చదువు పట్ల దృష్టి పెట్టాలని, బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# రేణిగుంట విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం...







నాయుడుపేట, పెన్ పవర్, మార్చి 12 నెల్లూరు జిల్లా పర్యటన నిమిత్తం గురువారం రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ,ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ కు పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు ఘన స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు,చంద్రగిరి, సూళ్లూరుపేట,శ్రీకాళహస్తి, గూడూరు ఎమ్మెల్యే లు పులివర్తి నాని,నెలవెల విజయశ్రీ,బొజ్జల సుధీర్ రెడ్డి,పాశం సునీల్ కుమార్, ఎం ఎల్ సి బల్లి కళ్యాణ చక్రవర్తి, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ,గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ,యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్,డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, కార్పొరేట్లు, నరసింహచారి నరేంద్ర,శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్,తదితర అధికారులు ప్రజాప్రతినిధులు మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# అంగన్వాడీ మరియు సహాయకుల పోస్టులకు ఇంటర్వ్యూలు



పలమనేరు,పెన్ పవర్, మార్చి 12, పలమనేరు,బైరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు మరియు సహాయకులకు ఆర్డీవో కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహించారు.పలమనేరు ప్రాజెక్ట్ నందు రెండు కార్యకర్త పోస్టులు మరియు 58 హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.అలాగే బైరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్వాడీ కార్యకర్త మరియు 41 హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలు ఆర్డీవో భవాని,జిల్లా స్త్రీ మరియు శిశుఅభివృద్ధి సాధికారత అధికారిని వెంకటేశ్వరి,జిల్లా డిఎమ్ అండ్ హెచ్ఓ వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో జరగగా ఇందులో పలమనేరు సిడిపిఓ ఉమారాణి బైరెడ్డిపల్లి సిడిపిఓ అరుణశ్రీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోస్టులకు సంబంధించి 58 మంది పలమనేరు ప్రాజెక్టుకు హెల్పర్ పోస్టులకు హాజరయ్యారు.కార్యకర్త పోస్టులకు 4గురు హాజరయ్యారు.అలాగే బైరెడ్డిపల్లికి సంబంధించి 58 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి శూన్యం



ఇందుకూరుపేట పెన్ పవర్ మార్చి 12. రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ కరువు.. విచ్చలవిడిగా అవినీతి. పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచే పార్టీ వైసిపి.. మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి..యాంకర్ వాయిస్.. ఏవీఎంలతో గెలిచి అధికారంలోకి వచ్చిన కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం శూన్యమని కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఇందుకూరుపేట మండలం డేవిస్ పేటలో వైసిపి 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పేద గుడిసెలో నుంచి పేదల మనసులలో నుంచి పుట్టిన పార్టీ అని పేదల మనసులో సుస్థిరంగా ఉంటుందన్నారు. ఎంతమంది ఇబ్బంది పెట్టినా అక్రమ కేసులు బనాయించిన లెక్కచేయకుండా ప్రజలలో పాదయాత్ర చేసి ముఖ్యమంత్రిగా గెలిచిన నేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా 33 సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్మోహన్ రెడ్డి విజయం సాధిస్తారు అన్నారు.

కూటమి పాలనలో అవినీతి అరాచకం ఎక్కువైందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలపై దాడులు జరగటం వైఎస్ఆర్సిపి నాయకులు పై అక్రమ కేసులు బనాయించడం తప్ప పేద ప్రజలను పూర్తిగా వదిలేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్షణ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్









నెల్లూరు పెన్ పవర్ మార్చి 12. జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన ఈ బృహత్తర ప్రాజెక్టు ఏర్పాటుతో భారత స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యం బలోపేతమవుతుందని వ్యాఖ్య మత్స్యకారులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని లోకేష్ భరోసా రాష్ట్రాన్ని రక్షణ తయారీ, సముద్ర సాంకేతిక రంగాల్లో దేశంలోనే ప్రముఖ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.గురువారం నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో ఏర్పాటు చేయనున్న సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ప్రపంచంలోనే గొప్ప పరిశ్రమను తమ రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన కంపెనీ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. తన యువగళం పాదయాత్ర సమయంలో ప్రాంత మత్స్యకారులకు, వారి పిల్లలకు భవిష్యత్తుకు అండగా ఉంటామని హామీ ఇచ్చాను అని, ఆ హామీని నిలబెట్టుకుంటూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు చెప్పారు. దేశ రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరికరాల తయారీలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆటోనమస్ మారిటైమ్ సిస్టమ్స్, అన్‌మ్యాన్డ్ సర్ఫేస్ వెసల్స్, ఆధునిక సముద్ర సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి జరగనుందని తెలిపారు. ఈ కంపెనీతో తనకు ఒక బలమైన అనుబంధం ఉందని చెప్పారు. రాష్ట్రానికి వచ్చిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, భారత స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, సముద్ర సాంకేతికతలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలకనుంది. తీర ప్రాంత భద్రత మరియు పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తూ, మత్స్యకార రంగం మరియు పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఈ కేంద్రం ఒక గొప్ప ఊతంగా నిలవనుందని లోకేష్ అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు వెయ్యి మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడనున్నాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర యువతకు అధునాతన సాంకేతిక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం సువిశాలమైన సముద్ర తీర ప్రాంతాన్ని కలిగి ఉందని, అందులో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని మంత్రి చెప్పారు. సముద్ర తీర ప్రాంతాలను ఆధునిక పరిశ్రమల కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో పనిచేస్తోందన్నారు. లక్షలాది కుటుంబాలు రాష్ట్రంలో సముద్ర తీరంపై ఆధారపడి జీవిస్తున్నాయని, అందుకనే గౌరవ ముఖ్యమంత్రి ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆక్వా రంగం, మత్స్యకార రంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రీమ్ ప్రాజెక్ట్ అని, దీని ద్వారా మత్స్యకారుల జీవన స్థితిగతులు మారనున్నట్లు చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుతో 25 వేల మత్స్యకార కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని, 1250 మేకనైజ్డ్ బోట్లు నిలుపుకునేలా, 41 వేల టన్నుల చేపల నిల్వ సామర్థ్యంతో ఈ ఫిషింగ్ హార్బర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులకు ఈ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని మంత్రి నారా లోకేష్ మత్స్యకారుల్లో భరోసా నింపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధితో పాటు ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా తీర ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట పడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో బ్లూ ఎకానమీ, సముద్ర పరిశ్రమలు మరియు ఆధునిక సాంకేతిక5 రంగాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూలి అత్యాధునిక టెక్నాలజీతో ప్రపంచంలో అద్భుతమైన ఇండస్ట్రీని జువ్వలదిన్నెలో ఏర్పాటుచేయడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నే వేదికగా ప్రపంచంలోనే మొట్టమొదటి సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్ కు శంకుస్థాపన జరగడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఇక్కడి డ్రోన్లను ఉపయోగించి సముద్రంలోని ఏ ప్రాంతంలో ఎక్కువ మత్స్యసంపద ఉందో కూడా తెలుసుకోవచ్చన్నారు. ఈ పరిశ్రమ మత్స్యకారుల కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సుమారు వెయ్యిమందికి మరో రెండేళ్లలో ఈ ఇండస్ట్రీ ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఉపాధి కోసం వలసలు వెళ్లనక్కరలేదని, మన సొంత ఊర్లోనే ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు, యువనేత నారా లోకేష్ కృషితో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ రక్షణరంగానికి సంబంధించిన పరిశ్రమను జువ్వలదిన్నెలో నెలకొల్పడం నెల్లూరుజిల్లాకు ఒక కానుక అన్నారు. ప్రపంచంలోని మొట్టమొదటిసారిగా భారతరక్షణ రంగం, సాగర్ డిఫెన్స్ కంపెనీ కలిసి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో అతిపెద్ద పరిశ్రమను జువ్వలదిన్నె హర్బర్ కేంద్రంగా నెలకొల్పడం ఈ ప్రాంతవాసుల అదృష్టంగా చెప్పారు. అమరజీవి పొట్టిశ్రీరాములు మెమెరియల్ సెంటర్‌గా జువ్వలదిన్నెలో నారా లోకేష్ పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మత్స్యకార గ్రామాలకు బ్రిడ్జిలు, రహదారులు, తుఫాను బిల్డింగ్‌లన్నీ కూడా నారా లోకేష్ హయంలోనే నిర్మించినట్లు గుర్తుచేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటు వలన మత్స్యకారులకు ఎంతో మేలు చేకూరుతుందని బీద రవిచంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. కావలి శానససభ్యులు దగ్గుమాటి వెంకృష్ణారెడ్డి మాట్లాడుతూలి బ్రహ్మంగారి కాలజ్ఞానం మేరకు పెద్దఎత్తున పరిశ్రమల ఏర్పాటుతో కావలి కనకపట్టణంగా మారుతుందన్నారు. నారా లోకేష్ గారి దూరదృష్టితో అనేక పరిశ్రమల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారుతుందన్నారు. అటు రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ ప్రాజెక్టు, ఇటు జువ్వలదిన్నె హర్బర్ కేంద్రంగా సాగర్ డిఫెన్సీ పరిశ్రమ, ఇంకా మరెన్నో నూతన పరిశ్రమలు కావలి సమీపంలో ఏర్పాటుకావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా చెప్పారు. ఇందుకు కృషిచేస్తున్న నారా లోకేష్‌కు కావలి ప్రజలు ఎప్పటికీ రుణపడి వుంటారన్నారు. మత్స్యకారులకు సేవ చేసే భాగ్యం తనకు లభించడం చాలా ఆనందంగా వుందన్నారు. జువ్వలదిన్నెలో ఫిషింగ్‌హార్బర్‌ను తాను నిర్మించానని, తన హయంలోనే అనేక పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు కావడం మనసుకు సంతృప్తిగా ఉందన్నారు. ఈ పరిశ్రమ మత్స్యకారులకు భరోసాగా నిలుస్తుందని, దీనిని మనమంతా మనస్ఫూర్తిగా స్వాగతించి, సహకారం అందించాలన్నారు. ఇది ఒక పారిశ్రామికవాడగా అభివృద్ధి కానుందన్నారు. సాగర్ డిఫెన్స్‌లో కావలి పట్టణ యువతకు, సమీప గ్రామాల యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నారా లోకేష్‌ను కోరారు. తొలుత నెల్లూరుజిల్లా బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప వద్ద మంత్రి నారా లోకేష్‌కు నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు, కావలి ఎమ్మెల్యే శ్రీ దగ్గుమాటి కృష్ణారెడ్డి కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.మంత్రి నారా లోకేష్ ను చూసేందుకు పెద్దఎత్తున విచ్చేసిన కార్యకర్తలు..అందరికి లోకేష్ అభివాదం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎమ్మెల్యేలు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, సాగర్ డిఫెన్స్ కంపెనీ చైర్మన్ నికుంజ్, సీఈఓ ఆర్ కే బి సింగ్, సౌరబ్ పాటిల్, దయానంద్, సునీల్, ఏపీ మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, సీఈవో అభిషేక్ కుమార్, పలువురు ప్రముఖులు, కంపెనీ ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ పరిశ్రమ శంకుస్థాపనకు మంత్రి నారా లోకేష్ రాక..!

## తిరుపతి విమానాశ్రయం లో మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఘన స్వాగతం





నెల్లూరు పెన్ పవర్, మార్చి, 12: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో ఏర్పాటు చేయనున్న సాగర్ డిఫెన్స్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ని తిరుపతి విమానాశ్రయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆత్మీయంగా కలసి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు పరస్పరం అభివాదాలు మార్చుకొని జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా జువ్వలదిన్నె గ్రామంలో స్థాపించబోయే సాగర్ డిఫెన్స్ పరిశ్రమ ప్రాజెక్ట్ గురించి చర్చించారు.

ఈ పరిశ్రమ ద్వారా ప్రాంతీయ యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు నెల్లూరు జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.తిరుపతి విమానాశ్రయంలో జరిగిన ఈ స్వాగత కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు కూడా పాల్గొని మంత్రివర్యులకు హృదయపూర్వక స్వాగతం పలికారు.

# 20 లక్షల రూపాయలు విలువ చేసే మొక్కలను పీకేసారు..

## బాధితులు ప్రళయకావేరి రమణయ్య, రమణమ్మ ఆవేదన..




నెల్లూరు పెన్ పవర్,మార్చి, 12: తమకు జీవనాధారమైన పొలాన్ని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకోవాలని తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని కావలి మండలం చెన్నాయపాలెం గ్రామానికి చెందిన ప్రళయ కావేరి రవణయ్య, రమణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నాయపాలెం గ్రామానికి చెందిన మా కుటుంబం గత 25 ఏళ్లుగా సుమారు 8 ఎకరాల 60 సెంట్ల భూమిని సాగు సాగు చేసుకుంటున్నామని తెలిపారు. సదరు భూమి తమ పట్టా పొలమని, గ్రామ అడంగల్ వన్ బి కూడా ఉందని తెలిపారు. దీనిపై గతంలోనే కోర్టుకు వెళ్లి స్టే ఉత్తర్వులు కూడా తెచ్చుకున్నామని అన్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో పరిశ్రమలు వస్తుండటంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, దీంతో కొందరు మహిళా మండలి పేరుతో మహిళలు కన్ను తమ పొలంపై పడిందని ఆరోపించారు. మహిళా మండలి పేరుతో కొంతమంది మహిళలు ఏకమై, తమ పొలంలోకి రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. పొలంలో అక్రమంగా టెంటు వేసి మమ్మల్ని లోపలికి రానివ్వకుండా దౌర్జన్యం చేశారు. నా మొబైల్ ఫోన్ కూడా లాక్కున్నారని పోలీసులను ఆశ్రయించగా వారు ఫోన్ ఇప్పించారు కానీ సమస్య పరిష్కారం కాలేదు" అని వివరించారు.పొలంలో సాగు చేసుకుంటున్న 20 లక్షల రూపాయలు విలువ చేసే జామాయిల్ మొక్కలను సైతం మహిళలు తొలగించారని, దీనివల్ల తమకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లిందని వాపోయారు. కేవలం ఆ భూమిపైనే ఆధారపడి జీవిస్తున్న తమకు న్యాయం చేయాలని, లేని ఎడల తమకు ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు.అధికారుల జోక్యంతో తమ పొలం తమకు దక్కేలా చూడాలని భార్యాభర్తలు రమణయ్య, రమణమ్మ కోరారు.